# ఘనంగా గోల్కొండ ఎల్లమ్మకు ఆరో బోనం

## వర్షంలోనూ బోనాలు సమర్పించిన భక్తులు

మెహిదీపట్నం/కార్వాన్, జూలై 25 : చారిత్రక గోల్కొండ కోటలో వెలసిన జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో గురువారం ఆరోబోనం పూజ సందర్భంగా భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బోనాలను సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్, ఈవో శ్రీనివాస్ రాజుల నేతృత్వంలో నవధాన్యాలతో పటం గీసి పూజలు చేశారు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలను, తొట్టెలను సమర్పించారు. సికింద్రాబాద్ బోనాల్లో రంగం సందర్భంగా భవిష్యవాణిని చెప్పే స్వర్ణలత గురువారం అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ పర్యవేక్షణలో గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్‌స్పెక్టర్ బందోబస్తును నిర్వహించారు.


గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల్లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

గోల్కొండ కోటలో బోనాలను తీసుకువెళ్తున్న భక్తులు

● కార్వాన్‌లోని హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో గోల్కొండ జగదాంబిక అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ఒడి బియ్యం పోసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నామాని రాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు ముత్యాల దుర్గారాణి , ప్రతినిధులు బి. స్వాతి, కె. భాగ్య, భార్గవి, హారిక, వరలక్ష్మి, ఉమా, ఫణి, అనురాధ,, లక్ష్మీ నారాయణ, రమేశ్, రంగాచారి,, అమరేందర్, సంతోష్ పాల్గొన్నారు.

### బోనాల్లో జలమండలి సేవలు

గోల్కొండకోటలో జరుగుతున్న బోనాల పూజల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా జలమండలి అధికారులు తమ సేవలను కొనసాగిస్తున్నారు. నీటి సౌకర్యంతోపాటు భక్తులకు, సందర్శకులకు, పర్యాటకులకు తాగడానికి నీరును అందిస్తున్నారు. ఇదిలా ఉండగా గురువారం జలమండలి డివిజన్ -3 జీఎం సుబ్రహ్మణ్యం, డీజీఎం లక్ష్మీనర్సింహా, మేనేజర్లు అశ్విని, సాజిద్ అలీ, టెక్నికల్ అధికారి బి.నర్సింగ్‌రావు గోల్కొండలో పర్యటించి అక్కడ ఏర్పాటు చేసిన నీటి క్యాంప్‌లను పరిశీలించారు.

ప్రతిపక్ష నాయకుడి హోదాలో తొలిసారి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరైన బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు అసెంబ్లీలో స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
– గోల్కొండ, జూలై 25

## ఇస్లామియా న్యాయ కళాశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం

న్యాయ విద్యార్థులతో సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి అరుణకుమారి

నాంపల్లి కోర్టులు, జూలై 25 (నమస్తే తెలంగాణ) : నాంపల్లి కోర్టుల న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో గురువారం ఇస్లామియా న్యాయ కళాశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి పి.అరుణకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి లీగల్ ఎయిడ్ క్లినిక్ చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల మార్గదర్శకాల ప్రకారం లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు న్యాయ పట్టాను సాధించేంత వరకు బాగా చదువుకోవాలని, చెడు అలవాట్లకు బానిసలు కాకూడదన్నారు. సమస్యల పరిష్కారానికి న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని, సమాజ శ్రేయస్సుకు న్యాయ విద్యార్థులుగా విశేషంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం న్యాయ విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## 30న ఉచిత మెగా జాబ్ మేళా

అబిడ్స్, జూలై 25 : మన్నాన్ ఖాన్, అచీవ్ అకాడమీల సంయుక్తాధ్వర్యంలో 150వ హైటెక్ సిటీ జాబ్ ఫెయిర్-2024ను ఈ నెల 30న మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో ఉన్న 100 ఫీట్ల రోడ్ శ్రీ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు రవి కుమార్ సాగర్, ఇర్షాద్ సేన్‌లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో 10 నుంచి ఏదైనా డిగ్రీ వరకు ఉన్న అభ్యర్థులు అనుభవం ఉన్నా లేకున్నా ఈ జాబ్ మేళాలో పాల్గొని ఆఫర్ లెటర్ పొందవచ్చన్నారు. వివరాలకు 8374315052 లో సంప్రదించాలన్నారు.

## చిన్నారులకు మెదడువాపు టీకా వేయించాలి

### వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్

కార్వాన్, జూలై 25: తొమ్మిది నెలల నుంచి15 ఏండ్ల లోపు ఉన్న చిన్నారులకు తప్పనిసరిగా మెదడువాపు నివారణ ( జప్రిస్ ఎంకిఫిలిటి) టీకా వేయించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్వాన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 15 ఏండ్ల లోపు చిన్నారులకు మెదడువాపు నివారణ టీకాలు వేస్తున్నట్లు కార్వాన్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. గురువారం ప్రారంభించిన టీకాల పంపిణీ ఆగస్టు 15 వరకు ఉంటుందని, మొదట స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు టీకాలు వేస్తామన్నారు. మొదటి రోజు కుల్సుంపురా పాఠశాల, జాఫర్‌గూడ ప్రాథమిక పాఠశాలలో 200 మంది చిన్నారులకు టీకాలు వేశామన్నారు. పాఠశాలలో టీకాలు పొందలేని వారు తమ పిల్లలను తమ కార్వాన్ ఆరోగ్య కేంద్రంకు వచ్చి టీకాలు తీసుకోవచ్చన్నారు.

## కార్వాన్ దర్బార్ మైసమ్మకు పట్టువస్త్రాలు

మెహిదీపట్నం, జూలై 25 : కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో గురువారం గోల్కొండ బోనాల కులవృత్తుల తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ అమర్‌సింగ్ చేతుల మీదుగా పట్టువస్త్రాల ను అర్చకులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కులవృత్తుల సంఘం అధ్యక్షుడు బి.సాయిబాబాచారి, ఆలయ పూజారి సురేశ్ చారి, నాయకులు శ్రీకాంత్ చారి, విజయ్, వినోద్, శివచారి, నవీన్, అశోక్, శివరాజ్ పాల్గొన్నారు.

## రెడ్‌హిల్స్ ఏడుగుళ్ల పోచమ్మ ఆలయంలో బోనాలు

మెహిదీపట్నం జూలై 25 : నాంపల్లి నియోజకవర్గం,రెడ్‌హిల్స్‌లో ఉన్న ఏడుగుళ్ల పోచమ్మ ఆలయంలో బోనాల పండుగ సందడి షురూ అయ్యింది. ఆదివారం ఈ ఆలయంలో ఆషాఢ మాసం బోనాలు ఉండగా గురువారం ఆలయ కమిటీ చైర్మన్ , బీఆర్ఎస్ పార్టీ నాంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ పూజలు నిర్వహించి తొలిబోనంతో బోనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌నేత ప్రదీప్‌కుమార్ అగర్వాల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సమస్యను పరిష్కరించాలి

చిక్కడపల్లి,జూలై25 : ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో బురద మయం కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుకుమ ముఠా జయసింహ గురువారంను పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షానికి పాఠశాల ప్రాంగణం మొత్తం బురదమయం కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని వెంటనే విద్యాశాఖ ఉన్నాతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బోలక్‌పూర్, ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, నాయకులు శివముదిరాజ్, దీన్‌దయాల్ రెడ్డి, బల్లా ప్రశాంత్, రాజు, గౌస్, శంకర్‌గౌడ్, కల్యాణ్ తదితరలు పాల్గొన్నారు.

## ముజీబ్‌కు ఘన సత్కారం

సుల్తాన్‌బజార్: టీఎన్జీఓ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో టీఎన్జీఓస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం హుసేనీ వల్లభనగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుండి రిజిస్ట్రేషన్ ఆఫీస్ హైదరాబాద్‌కు బదిలీ అయిన సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం సాయంత్రం హైదరాబాద్ జిల్లా రిజిస్ట్రార్ వల్లి సుబ్బలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొని ముజీబ్‌ను సత్కరించారు.

## అన్ని వర్గాల ప్రజలను విస్మరించారు..

చిక్కడపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు మేలు చేస్తామని గొప్పగా చెప్పి.. బడ్జెట్‌లో మాత్రం అన్ని వర్గాలను మిస్మరించింది. కుల సంఘాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసినా బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. విద్యార్థులకు, విద్యకు ప్రధాన్యత ఇవ్వలేదు. ఏ వర్గానికి కూడా ఈ బడ్జెట్‌లో మేలు చేయలేదు.మైనార్టీలకు నిరాశ పరిచింది. విద్యా, నిరుద్యోగ అంశాలను గాలికి వదిలేసింది.గత సీఎం కేసీఆర్ మాత్రం బడ్జెట్‌లో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించారు. రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, అన్నివర్గాల ప్రజలకు, అన్ని కార్పొరేషన్‌లకు బడ్జెట్‌ల పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని గుర్తుచేశారు.కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను నిరాశపర్చారు.
– ఎమ్మెల్యే ముఠా గోపాల్

## సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయాలి

చిక్కడపల్లి,జూలై25 మెరుగైన వైద్యం కోసం అనారోగ్యంతో బధపడుతున్న బాధితులకు సీఎం రిలీఫ్ వెంటనే విడుదలచేయాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రభత్వాన్ని కోరారు.ముషీరాబాద్‌కు చెందిన శంకర్ అనారోగ్యంతో బధపడుతూ శత్రచికిత్సల కోసం సీఎం రిలీఫ్ పండ్‌కు ధరఖాస్తు చేసుకోగా రూ.లక్ష రూపాయిలు మంజురైంది. గురువరం ఎమ్మెల్యే ముఠాగోపాల్ లబ్దిదారుడికి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజవర్గంలో పరిధిలో నుంచి సీఎం రిలీఫ్ పండ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకుల శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

కాచిగూడ, జూలై 25: హైదరాబాద్ నగర అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సెంట్రల్ జిల్లా నగరశాఖ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు హాజరై గురువారం బర్కత్‌పుర చౌరస్తాలో ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణాగౌడ్, కన్నెరమేశ్ యాదవ్, శ్రీధర్, ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రైవేట్ బస్తీ పాఠశాలను ఆదుకోవాలి

రవీంద్రభారతి,జూలై25: తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యపేరుతో విద్యార్థులను నిలువు దోపిడీ చేస్తున్న శ్రీచైతన్య, నారాయణ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చవద్దని పాఠశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (టీఆర్ఎస్ఎంఎ)ప్రతినిధులు కోరారు. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ గుర్తింపు పాఠశాలల మేనేజ్‌మెంట్ (ట్రెస్మా) రాష్ట్ర అధ్యక్షుడు కొండాల పాపిరెడ్డి, జనరల్ సెక్రటరి ఎస్.ఎన్.రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ భరత్‌కుమార్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డిలు మాట్లాడుతూ.. శ్రీచైతన్య,నారాయణ కార్పొరేట్ పాఠశాలల మాయజాలంతో తెలంగాణ ప్రైవేట్ బస్తీ పాఠశాలలు నడువక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. బోగస్ విద్యార్థి సంఘాల పేరుతో బస్తీ పాఠశాలలపై పడి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వానికి విద్యుత్, మంచినీటి బిల్లులుతో పాటు కమర్షియల్ ట్యాక్స్‌లను కూడా చెల్లిస్తున్నామని , అయినా పాఠశాలలు నడువక , టీచర్లకు జీతాలు ఇవ్వలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల తల్లిదండ్రుల ఎవ్వరూ కూడా దోపిడీకి గురిచేస్తున్న కార్పొరేట్ పాఠశాలలు అయిన నారాయణ,శ్రీచైతన్య పాఠశాల్లో చేర్పించవద్దని వారు పేర్కొన్నారు. తక్షణమే బోగస్ విద్యార్థి సంఘాల ఆగడాలను అరికట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

## 9న జంతర్‌మంతర్‌లో మాదిగల మహాధర్నా

రవీంద్రభారతి,జూలై 25 : ఆగస్టు 9న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మాదిగల మహాధర్నాను నిర్వహిస్తున్నట్లు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ తెలిపారు. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఛలో ఢిల్లీ మాదిగల మహాధర్నా కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ జరగకపోవడం వల్ల మాదిగ, మాదిగ ఉపకులాలకు విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అన్ని పార్టీలు మద్దతు తెలుపుతున్నాయి కానీ పరిష్కారం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మల్లీ కమిటీలు, కమిషన్ల పేరు మీద కాలయాపన చేస్తున్నారని, మాదిగల ఓట్ల మీద ఉన్న ప్రేమ వర్గీకరణ మీద లేదని మండిపడ్డారు.మాదిగల మహాధర్నాకు సిపిఎం నేత సీతారం ఏచూరి, సీపీఐ రాజా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల గెలువయ్య, మంచాల యాదగిరి, సంగపాక యేసుప్, చిగుళ్ల యాదయ్య, జీడి నర్సింహ, సాయలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ అధ్యక్షుడిగా గడ్డం

అబిడ్స్, జూలై 25 : అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా గోశామహల్‌నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు సెల్వం యాదవ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం మాట్లాడుతూ .. యాదవుల అభివృద్ధి, సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. కుల వృత్తి పై ఆధారపడిజీవిస్తున్న యాదవులకు తనవంతు తోడ్పాటునందిస్తానన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం నుండి ప్రయోజనం కలిగే చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## స్విమ్మింగ్ క్రీడాకారులకు స్వాగతం..

పతకాలతో రైల్వేస్టేషన్‌లో వాటర్ పిన్ స్విమ్మింగ్ క్రీడాకారులు

కాచిగూడ,జూలై 25: రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో నిర్వహించిన 7వ అండర్ వాటర్ పిన్ స్విమ్మింగ్ నేషనల్ చాంపియన్‌షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 29 క్రీడాకారులు 69 పతకాలు సాధించారు. రాజస్థాన్ నుంచి రైల్లో కాచిగూడ రైల్వేస్టేషన్‌కు చేరుకున్న వాటర్ పిన్ స్విమ్మింగ్ క్రీడాకారులకు తెలంగాణ అండర్ వాటర్‌పిన్ స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రతినిధి దినేశ్ రాజోరియా, అంతర్జాతీయ స్విమ్మర్ క్వీవిక్టోరియా స్వాగతంపలికి అభినందించారు. 28 రాష్ట్రాల నుంచి ఈ పోటీల్లో పాల్గొనగా బర్కత్‌పుర ప్రాంతానికి చెందిన ప్లీఫెన్‌కుమార్ 4 పతకాలు సాధించడం శుభచూచికమన్నారు.

## శిథిల ఇండ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కాచిగూడ,జూలై 25: వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకుని డివిజన్‌లోని శిథిలావాస్థలో ఉన్న ఇండ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు.ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం ఇంటింటికి తిరుగుతూ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం వరద ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సూచించారు. దశబ్ధకాలం నాటి ఇళ్లను కుల్చివేయాలని స్థానికులకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్,భీంయాదవ్, రవియాదవ్, అరవింద్, రాహూల్, వాసు, సంతోశ్, సాయిబాబా పాల్గొన్నారు.

## బస్ డైవర్లు ఏకాగ్రతతతో డ్రైవింగ్ చేయాలి

చిక్కడపల్లి,జూలై25 : ముషీరాబాద్ బస్ డిపో మేనేజర్ టి.కిషన్ రావు ఆధ్వర్యంలో గురువారం డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ ఆర్‌టీవో పురుషోత్తంరెడ్డి, హైదరాబాద్ రీజినల్ మేనేజర్ వరప్రసాద్‌లు హాజయ్యారు. పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లకు డ్రైవింగ్‌పై తీసుకోవాల్సి జాగ్రత్తలను సూచించారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ ప్రమాదం అని పేర్కొన్నారు, వర్షాకాలం మరింత జాగ్రత్తలు వహించాలని సూచించారు. వర ప్రసాద్ మాట్లాడుతూ డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు ఏకాగ్రతతో డ్రైవ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కళ్యాణి, చందర్, సుపర్ వైజర్ తదితరలు పాల్గొన్నారు.

## కథక్ అంంజుబాబుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం

చిక్కడపల్లి, జూలై 25 : కథక్ నాట్య రంగంలో ఐదు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న నాట్యగురువు ఎర్రం శెట్టి అంజుబాబుకు గౌరవ డాక్టరేట్ దక్కింది. బుధవారం న్యూఢిల్లీలోని ఓ హోటల్‌లో అమెరికా మేరీల్యాండ్‌కు చెందిన సౌత్ వెస్టన్ అమెరికన్ యూనివర్సిటీ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. భారతదేశం నుంచి వివిధ రంగాల్లో దశాబ్దాలుగా విశేష కృషి చేస్తున్న ప్రముఖులను గుర్తించి గౌరవ డాక్టరేట్, యూనివర్సిటీ మెడల్‌ను ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కెనడా మాంట్రియల్ సిటీ కాన్సులేట్ జనరల్ డాక్టర్ జానీస్ మార్బీయ.. నాట్యగురువు ఎర్రం శెట్టి అంజుబాబును గౌరవ డాక్టరేట్, గోల్డ్ మెడల్‌తో సత్కరించారు. సభకు అధ్యక్షతన వహించిన ప్రముఖ గజల్ గాయని పద్మశ్రీ పెనాజ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నేపాల్ కాన్సులేట్ జనరల్ ఎం.జయ ప్రకాశ్ శర్మ, యూనివర్సిటీ ట్రస్టీ డాక్టర్ కె.ఎల్. కంజు, ఎనర్జీ ఇంటర్నేషనల్ చైర్మన్ లయన్ డాక్టర్ గౌరవ గుప్తా, సీనియర్ జర్నలిస్టు అభిషేక్, తదితరలు పాల్గొన్నారు.

### 1969 తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్ల సౌకర్యం కల్పించాలి

చిక్కచిగూడ,జూలై 25: కాంగ్రెస్ ప్రభుత్వం1969 తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్ల సౌకర్యం కల్పించడానికి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టారని 1969 తెలంగాణ విద్యార్థి జేఏసి కన్వీనర్ ఎస్.గోపాల్‌రావు అన్నారు. గురువారం నింబోలిఅడ్డా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యమకారులు 75 ఏండ్లకు పైబడి ఉండడంతో అనేక అనారోగ్య సమస్యలు, ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారని, ఉద్యమకారుల సేవలను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి కుటుంబాలకు పెన్షన్, ఉచిత వైద్యం, ఇండ్ల స్థలాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## హుండీ ఆదాయం రూ.2,05,531

చిక్కడపల్లి,జూలై25 : నగరంలో ప్రసిద్ధి గాంచిన వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం హుండీని దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సురేఖ పర్యవేక్షణలో లెక్కించారు. ఈ సందర్భంగా ఈఓ దేవనాథం మాట్లాడుతూ.. 55 రోజులకు గాను రూ.2,05,531 వచ్చిందని తెలిపారు.

## కోర్కెలు తీర్చే కొంగు బంగారం..

- 28, 29లలో అంబర్‌పేట అమ్మవారి బోనాలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు

# మహంకాళి అమ్మవారు

అంబర్‌పేట, జూలై 25: అంబర్‌పేట ప్రజల కొంగు బంగారం.. .అందరి కోర్కెలు తీర్చే మహంకాళి అమ్మవారి బోనాల పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జూలై 28, 29 తేదీల్లో రెండు రోజుల పాటు అంగరంగ వైభవంగా బోనాల జాతరను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేశారు. జంటనగరాల్లో బోనాల ఉత్సవాలను అత్యం త వైభవంగా జరుపుకొనే దేవాలయాల్లో తృతీయ స్థానాన్ని దక్కించుకున్న అంబర్‌పేట మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఆహ్లాదకర వాతావరణంలో జరుగనుంది. జూలై 14న ఘటం ఊరేగింపుతో ఈ బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. 27 వరకు ఘ టం అన్ని బస్తీల్లో తిరుగుతుంది. 28న ఉద యం 4 నుంచి 6 గంటల వరకు అమ్మవారికి అభిషేకం జరుగుతుంది. 29న తెల్లవారు జామున 3 గంటల నుంచి అమ్మవారి ఎదుర్కోలు కార్యక్రమం జరుగుతుంది. మధ్యా హ్నం 12 గంటలకు అమ్మవారికి నూతన వస్త్రాలు, ఒంటి గంటకు పచ్చికుండ స్థాపన, 2 గంటలకు ఏర్పుల విజయ్‌కుమార్‌చే భవిష్యవాణి(రంగం) కార్యక్రమం ఉంటుంది. 3 గంటలకు పోతరాజుల ప్రదక్షణ, సాయంత్రం 4 గంటలకు బలిగంప తీయుట, 6 గంటలకు అమ్మవారి సాగనంపు ఊరేగింపుతో బోనాల రెండు రోజుల జాతర పూర్తవుతుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అ న్ని ఏర్పాట్లు చేశామని దేవస్థాన సేవా సమితి ప్రధాన సలహాదారు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ జి.లక్ష్మణ్‌గౌడ్, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపలి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్‌గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిశోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, ఫైనాన్స్ కమిటీ చైర్మన్ పి.గిరిధర్‌గౌడ్ తదితరులు చెప్పారు. అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులతో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని, పోలీసులు కూడా గట్టి భద్రత ఏర్పాట్లను చేశారని తెలిపారు. హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కి షన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ ఎంపీ లు అంజన్‌కుమార్ యాదవ్, హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, కార్పొరేటర్లు తదితరులు హాజరుకానున్నారుని వారు పేర్కొన్నారు.

విద్యుత్ కాంతుల మధ్య అమ్మవారి దేవాలయం.. ( ఇన్‌సెట్‌లో) మహంకాళి అమ్మవారు

### ఏడు దశాబ్దాల చరిత్ర...

అంబర్‌పేట మహంకాళి దేవాలయానికి ఏడు దశాబ్దాల చరిత్ర ఉంది. తెలంగాణ ఆచార వ్యవహారాలకు ఆటపట్టు అయినటువంటి అంబర్‌పేట గ్రామం జానపద కళారీతులు, సంస్కృతి,సంప్రదాయాలకు అగ్రస్థానాన్ని సంపాదించింది. అప్పటి గ్రామ పాలన వ్యవస్థ అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి అనే సంస్థను స్థాపించి 1950లో అంబర్‌పేట గ్రామం నడిబొడ్డున మహంకాళి దేవాలయ నిర్మాణాన్ని చేపట్టింది. అమ్మవారి విగ్రహాన్ని 1953 సెప్టెంబర్ 3న ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి క్రమం తప్పకుండా 71 సంవత్సరా లుగా బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. 2004లో ఆలయాన్ని అప్పటి దేవస్థాన సేవా సమితి అధ్యక్షుడుదుర్గాప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో పునర్నిర్మించారు. స్థానికంగా ప్రతి ఇంటిలో ఏ శుభ కా ర్యం